keratam.in
www.digital.keratam.in
కెరటం
ఆదివారం, 14 మే 2023 పేజీలు 08

### శ్రమశక్తి అవార్డుగ్రహీత
## కాపు కృష్ణకు ఘన సన్మానం



2

# కర్ణాటక కాంగ్రెస్‌దే

- తెలంగాణాలో కూడ ఇదే రిపీట్ అవుతుంది
- టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు
- కర్ణాటక ఫలితాలపై కొత్తగూడెం కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు
- మిఠాయిలు పంచుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**శామ్, మే13(కెరటం ప్రతినిధి)**

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించిన నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా ఇదే సీన్ రిపీట్ అవుతుందని టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు ధీమా వ్యక్తం చేశారు. శనివారం కొత్తగూడెంలో కర్ణాటక ఫలితాలపై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. కొత్తగూడెం విద్యానగర్ లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నాగా సీతారాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో టపాసులు, బాణాసంచా కాల్చిన అనంతరం ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుని అభినందనలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈసారి తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. తమ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ప్రభావం దేశవ్యాప్తంగా చూపిస్తుందని అన్నారు. తెలంగాణలో కర్ణాటక ఫలితాలే రిపీట్ అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ గెలుపు కార్యకర్తలదేనన్న ఆయన ఎన్నో కష్టనష్టాలు భరించి 10 సంవత్సరాలుగా అధికారానికి దూరమై ఎన్నో సవాళ్లు ఎదుర్కొని కష్టపడి మరీ నేడు అధికారంలోకి తీసుకువచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ సర్వదా రుణపడి ఉంటుందని ఆయన అన్నారు.



కర్ణాటక ఫలితాలు తెలంగాణా కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహాన్ని సంతోషాన్ని నింపాయని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. కర్నాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి అద్భుతమైన విజయం అందించారన్నారు. ఎన్నికలు ప్రారంభమైన నాటి నుంచి ఖర్గే ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో సహా ఎంతోమంది పెద్దలు టీం వర్కు చేశారని, అందరూ సమిష్టి ప్రణాళికతో ఈ విజయం వరించిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ మరింత పుంజుకుంటోందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణతో పాటు దేశంలో కాంగ్రెస్ విజయం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గృహజ్యోతు, గృహలక్ష్మి, అన్నదాత, యువ నిధి, మహిళా శక్తి పథకాలు ప్రజల్లోకి బాగా తీసుకెళ్లారని, కాంగ్రెస్ హామీలను అమలు చేస్తుందనే నమ్మకంతోనే ప్రజలు ఓట్లు వేశారని నాగా సీతారాములు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో ప్రజల్లో, కాంగ్రెస్‌లో మంచి జోష్ వచ్చిందన్నారు. మధ్య తరగతి ప్రజలపై పడిన భారాలు ఈ ఎన్నికలలో ఓట్లు ప్రభావం కనిపించిందన్నారు. ప్రధాని మోదీ స్వయంగా రోడ్ షోలు చేసినా ప్రజలు నమ్మలేదని, భవిష్యత్తులో జరిగే ఏపీ, తెలంగాణ, మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు మంచి ఆదరణ ఉంటుందని సీతారాములు ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటక ఎన్నికల్లో కర్షక కార్మికులు బిజెపి ప్రభుత్వం పతనాన్ని శాసించాయని అన్నారు. కర్ణాటకలో బిజెపికి పట్టిన గతే ఇక్కడ కేసీఆర్ ప్రభుత్వానికి పడుతుందని సర్కార్ నియంతృత్వ ధోరణిని ఇప్పటికైనా మార్చుకోవాలని నాగా సీతారాములు హెచ్చరించారు. ఈ సమావేశంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపల్లి శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ కరీం పాషా, ఓబీసీ జిల్లా సెక్రటరీ బాలు భద్రరావు, యువజన కాంగ్రెస్ నాయకులు తేజావత్ సాయి, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అబిద్, కిసాన్ సెల్ జిల్లా సెక్రెటరీ ఎల్లావుల కృష్ణ మూర్తి, పాల్వంచ మండల మెంటం రాము, లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు అజ్మీరా రాము, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పెరుగు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## డా.గడల విస్తృత పర్యటన

- ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పలువురి పరామర్శ
- పలు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వాదం
- కరకవాగు శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవంలో అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన డా.గడల
- పాల్వంచలో జనహిత కార్యాలయం ప్రారంభం

2






## బైరి సోనిది ప్రభుత్వ హత్య

- జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై కనికరం లేని సర్కార్
- బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

3

### సింగరేణి డైరెక్టర్(పా) ఎన్.బలరాం సేవలు
## ఎంతో అభినందనీయం

- బెస్ట్ డైరెక్టర్ కార్పొరేట్ మేనేజ్మెంట్ అండ్ ఇన్నోవేటివ్ లీడర్షిప్ ఎక్సలెన్స్ అవార్డు రావడం సంతోషకరం
- భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్

4

## శ్రమశక్తి అవార్డుగ్రహీత

# కాపు కృష్ణకు ఘన సన్మానం

**ముఖ్యఅతిథిలుగా పాల్గొని సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు**

**శామ్, మే13(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ టీబీజీకేఎస్ కార్యాలయంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో శ్రమశక్తి అవార్డు గ్రహీతలు టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ, కూసాని వీరభద్రం వివిఎన్ స్వామి కె.తిరుపతిరావు, జెఎస్ఆర్ మూర్తి, ఘనపనేని శ్రీనివాస్ రమేష్‌లను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర టీబీజీకేఎస్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య పాల్గొని మే డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ రవీంద్రభారతిలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు అందుకున్న టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణను శుక్రవారం టీబీజీకేఎస్ కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా



సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు ఏ కష్టమొచ్చినా ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ కార్మికుల అభివృద్ధికి పాటుపడిన వారిని గుర్తించి శ్రమశక్తి అవార్డు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కాపు కృష్ణ మాట్లాడుతూ కష్టానికి ఫలితం దక్కిందని, శ్రమశక్తి అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందని, టీబీజీకేఎస్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, కార్మికుల శ్రేయస్సు కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ముప్పాని సోమిరెడ్డి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, జిఎం కమిటీ మెంబర్ బోటిక్ రాజశేఖర్, జేబీ మోహన్, సుధాకర్ రెడ్డి, చెరుపల్లి నాగరాజు, గోపు కుమారస్వామి, గడప రాజయ్య, గణేష్, సదానందం, నాగమోహన్, అశోక్, ఎన్వి రావు, హైదర్, సూరజ్, శేఖర్, హీరోలాల్ తదితరులు పాల్గొన్నారు.





### శ్రమశక్తి అవార్డు గ్రహితలకు సత్కారం

**శామ్, మే13(కెరటం ప్రతినిధి)**

ప్రపంచ కార్మిక దినోత్సవమైన మే 1వ తేదీన ప్రతిష్టాకరమైన "శ్రమ శక్తి "అవార్డును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కార్మిక శాఖ మంత్రి సామకూర మల్లా రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన అవార్డు గ్రహీతలు అయిన సింగరేణి ఉద్యోగులను కొత్తగూడెం కార్పొరేట్ టిబిజికెఎస్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం సన్మానించారు. ఈ కార్యక్రమానికి టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకట్రావు, కార్యనిర్వాహక అధ్యక్షులు కెంగర్ల మల్లయ్య ముఖ్య అతిధులుగా హాజరై అవార్డుగ్రహీతలకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేట్ నుండి తిరుపతి రావు, మోరె రమేష్, విఎన్ఎస్ స్వామి, కొత్తగూడెం ఏరియా నుండి కాపు కృష్ణ, కూసన వీరభద్రం సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ నుండి శ్రీనివాస్ రావు, మూర్తి లను సన్మానించారు. టిబిజికెఎస్ నాయకులకు ఇంత పెద్దఎత్తున అవార్డ్స్ రావడం గర్వకారణమని, ఇదే ఉత్సాహంతో రాబోయే గుర్తింపు సంగం ఎన్నికలలో పనిచేసి యూనియన్ అభివృద్ధికి కృషిసల్పాలని వక్తలు అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ముప్పాని సోమిరెడ్డి అధ్యకత వహించగా, టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రజాక్ పర్యవేక్షణలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా

# దివ్యాంగ ఆదర్శ వివాహం

**ప్రేమకు వైకల్యం దాసోహమని నిరూపించిన ఆదర్శ జంట**


**శామ్, మే13(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివిపిఎస్), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దివ్యాంగ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో 13వ దివ్యాంగ ఆదర్శ జంట వివాహం స్థానిక బాబు క్యాంప్ రామాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. విద్యుత్ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి దివ్యాంగుడిగా మారిన గుబ్బల సతీష్ ను సకలాంగురాలైన శిల్ప వివాహం చేసుకోవడానికి ఇష్టపడగా, వారి అభ్యర్థన మేరకు టీవీపీఎస్ సంఘం ఈ వివాహం మహోత్సవాన్ని కన్నుల పండుగగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహమంటే ఆర్భాటం కాదని ఆదర్శంగా ఉండాలని నిజమైన ప్రేమ వైకల్యాన్ని చూడదని ఈ ఆదర్శ జంట మరొకసారి నిరూపించినందుకు వారిని అభినందించారు. ఈ ఆదర్శ జంటను ఊకంటి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, టీబీజీకే నాయకులు



కుసన వీరభద్రయ్య, మోరిశెట్టి భవానీ ప్రసాద్, శివ , బీఎస్పీ నాయకులు కామేష్, రత్నకుమారి, వెంకన్న, మొక్కల రాజశేఖర్, టీవిపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు విజేఏసీ చైర్మన్ సతీష్ గుండపునేని, ఆర్విఎం సభ్యులు కన్నా, రాజేష్, రిషి, దివ్యాంగ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు మాలోత్ జగ్గుదాస్, రమణయ్య, లింగయ్య పలువురు ఆశీర్వదించారు. టీవీపీఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు, సున్నం కరుణాకర్, అల్తాఫ్, హుస్సేన్ గోపాల్, సాయిబాబా, ఖాదర్ బాబా, కళా బాబు రెడ్డి, రమేష్, సైదులు, ప్రభాకర్, సాయి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.





# డా.గడల విస్తృత పర్యటన

- ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పలువురి పరామర్శ
- పలు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వాదం
- కరకవాగు శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవంలో అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన డా.గడల
- పాల్వంచలో జనహిత కార్యాలయం ప్రారంభం

**శామ్, మే13(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం సుజాతనగర్ మండలంలోపలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం జూలూరుపాడులో ఐ న్యూస్ రిపోర్టర్ పుల్లారావుని పరామర్శించడం జరిగింది. తిరిగి కొత్తగూడెం వెళ్తుండగా మార్గ మధ్యలో జూలూరుపాడు మండలం మాచినపేట గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఎద్దు ఢీకొని తీవ్ర గాయాల పాలైన క్షతగాత్రులను పరామర్శించి తన వాహనంలో హాస్పిటల్‌కు తరలించి సంబంధిత సూపరిండెంట్‌కి సమాచారం ఇచ్చి నాణ్యమైన వైద్య సేవలు అందించవలసిందిగా డా.గడల కోరారు. అనంతరం రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కూశం మల్లేష్ కుటుంబాన్ని, ఎంపీటీసీ రుక్మిణి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి ఉజ్వల భవిష్యత్ పేదలకు అందించాలనే లక్ష్యంతో డా.జీ.ఎస్.ఆర్ ట్రస్ట్ సేవలు విస్తృత పరచాలని పాల్వంచలో జనహిత నూతన కార్యా లయాన్ని ప్రారంభించారు. అనంతరం పాల్వంచ మండలం కరకవాగు గ్రామం శ్రీ పెద్దమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# బైరి సోనిది ప్రభుత్వ హత్య

- జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై కనికరం లేని సర్కార్
- బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, మే13(కెరటం ప్రతినిధి)**

జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరీ సోనీది ముమ్మాటికీ తెలంగాణ సర్కారు చేసిన హత్య అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం బైరి సోనీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలియజేసారు.అనంతరం కామేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరీ సోని పంచాయతీ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యతని అన్నారు. గత 15 రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాన్ని రెగ్యులర్ చేయాలని,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమ్మెకు పూనుకున్నారని గుర్తు చేశారు.అయితే ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు కనీసం వారి కనీస డిమాండ్లను పరిష్కరించకపోగా వారి పట్ల కఠినంగా వ్యవహరించారని ఆరోపించారు. దీంతో తప్పని పరిస్థితిలో విధులకు హాజరైన సోని తనకు ఉద్యోగ భద్రత లేదని భావించే ఆత్మహత్యయత్నానికి పూనుకొని తనవు చాలించిందన్నారు. 10 వేల మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శిల జీవితాలతో ప్రభుత్వం అక్కస్సుతో, కక్ష సాధింపు చర్యలతో వ్యవరించడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని అన్నారు. సోనీ మరణానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అదేవిధంగా ఆమె మృతికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని బీఎస్పీ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లిఖార్జున రావు, చెనిగరపు నిరంజన్, సాయి, తాటిపాముల హరికృష్ణ, రాయరాకుల జగదీష్, శారద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.








## ఈద్ మీలాబ్ ప్రోగ్రాం ఏర్పాటు

**శామ్, మే13(కెరటం ప్రతినిధి)**

పివికే 5 నందు శనివారం ఈద్ మీలాబ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఇట్టి ప్రోగ్రామ్ నందు పి వి కే 5 ఏజెంట్ రవీందర్ ,గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, అబ్దుల్ బాషీద్ కార్మిక సంఘాల నేతలు అధికారులు కార్మికులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతిగానే గంగ జమున తెహ్జిద్ ఇలాంటి కార్యక్రమాల ద్వారా కళ్ళకు కట్టినట్టు కనబడుతుందని అందరిలో సోదర భావం పెరుగుతుందని, ఎన్నో ఏళ్లుగా నిర్వహించే ఇట్టి కార్యక్రమాలను ఇంక ముందు కూడా నిర్వహించాలని కోరడం జరిగింది. అదేవిధంగా తల్లిదండ్రులను చూడా ల్సిన బాధ్యతను పిల్లలు చూడాలని చెప్పడం జరిగింది. ఇంత చక్కటి కార్యక్రమా లను ప్రస్తుత సమాజంలో ఎంతైనా అవసరమని ఈ కార్యక్రమంలో తాను కూడా భాగస్వామ్యం అయినందుకు సంతోషిస్తున్నానని చెప్పడం జరిగింది. మైన్లో ఉన్న ప్రతి ఒక్కరికి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఆర్గనైజర్స్‌ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ షాకీర్, పెట్టి ఇంజనీర్ శ్రీనివాస్, హెచ్ ఎంఎస్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్, ఐ ఎన్ టి సి రమణయ్య,సవీర్, షకీలా ,హుమాయం, జమీర్, రఫీ, అక్బర్, కాజా ,రబ్బాని, షరీఫ్ పాల్గొనడం జరిగింది.



## వరంగల్ ఎన్పీడీ.సీ.ఎల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఈశ్వరరావు**


**శామ్, మే13(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ కేంద్రంగా ఎన్పీడీసీఎల్ 17 జిల్లాల స్థాయి ఆఫీసు విస్తరించి పనిచేస్తుందని, ఈ జిల్లాల పరిధిలో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని కావున వాటిని వెంటనే పరిష్కరించాలని, జి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. ఈశ్వర్ రావు తెలియజేశారు. ముందుగా రాష్ట్ర అధ్యక్షులకు కంపెనీ కార్యదర్శి ఎం. ప్రసాద్, అధ్యక్షులు జి.ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు జి.ప్రభాకర్ రెడ్డి కమిటీ సభ్యులు వివిధ జిల్లాల నాయకులు సాదరంగా ఆహ్వానించినారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కేశ్వర రావు మాట్లాడుతూ ఈ సంస్థలో కిందిస్థాయి పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉద్యోగుల మీద పని భారం అధికంగా ఉందని కావున వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, 2007 మ్యాచ్ వారికి జేఎల్ఎంలకు ఏరియల్ ఇవ్వాలని ,కొత్త సబ్‌స్టేషన్ నిర్మించిన వాటి స్థానంలో సరియైన సిబ్బంది లేక నలుగురు చేయవలసిన చోట ఇద్దరు ముగ్గురు మాత్రమే చేస్తున్నారని దీని ద్వారా కార్మికులు అధికంగా పనిచేయటమే గాక అత్యవసరమైన సమయంలో సెలవులు లభించడం లేదని తెలియజేశారు. సబ్ స్టేషన్లలో ఫోర్ ప్లస్ వన్ నియామకం చేపట్టాలని, సంస్థలో ఖాళీ పోస్టులలో రిటైర్ అయిన వారిని తీసుకుంటున్నారని, వీరి స్థానంలో అన్ మాన్, పీసి రేటు కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి వారితో నియామకం చేపట్టాలని కోరారు, సంస్థలో పనిచేసే మీటర్ రీడర్లకు ,ప్రైవేట్ బిల్ కలెక్టర్లు, హమాలి అన్ మాన్ కార్మికులకు జీతాలు ఆలస్యంగా వస్తున్నందున చిన్న ఉద్యోగులైన వీరి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని కావున వీరికి సరైన సమయంలో వేతనాలు చెల్లించాలని కోరినారు. అన్మాన్ కార్మికుల మరణిస్తే వారి స్థానంలో వారి కుటుంబాలకి సంస్థలో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకై ఈనెల 25న ఎంపీడీసీఎల్ అధికారులను కలవనున్నట్లు అనంతము సమస్యల పరిష్కారం కానట్లయితే కార్యచరణ రూపొందించి ఆందోళనను చేయనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ కమిటీ సభ్యులతో పాటు జిల్లాల, నాయకులు ,డివిజన్ నాయకులు పాల్గొన్నారు. వారిలో నలవాల స్వామి, కొలగాని రమేష్, వెంకటేష్,యల్. శ్రీనివాస్, శివ ,శ్రీకాంత్ రాఘవేంద్రరావు ఉమామహేశ్వర రావు, గంట శ్రీనివాసరావు, యల్. నివసిలాల్ ,గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్(పా) ఎన్.బలరాం సేవలు

# ఎంతో అభినందనీయం

- బెస్ట్ డైరెక్టర్ కార్పొరేట్ మేనేజ్మెంట్ అండ్ ఇన్నోవేటివ్ లీడర్షిప్ ఎక్సలెన్స్ అవార్డు రావడం సంతోషకరం
- భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్
- ఘనంగా సత్కరించి అభినందించిన ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్!



**శామ్, మే13(కెరటం ప్రతినిధి)**

ఇటీవల ఒడిస్సాలోని భువనేశ్వర్‌లో నేషనల్ జియో మైన్ టెక్ సంస్థ నిర్వహించిన జాతీయ టెక్నాలజీ డేలో సింగరేణి కాలరీస్ డైరెక్టర్ పా ఎన్ బలరాంకి ప్రతిష్టాత్మక బెస్ట్ డైరెక్టర్ కార్పొరేట్ మేనేజ్మెంట్ అండ్ ఇన్నోవేటివ్ లీడర్షిప్ ఎక్సలెన్స్ అనే అవార్డును ప్రదానం చేయడం ప్రతి సింగరేణి కుటుంబానికి, బడుగు బలహీన వర్గాలకు ఎంతో గర్వకారణమని, సింగరేణి డైరెక్టర్ పా గా ఎన్ బలరాంఅందిస్తున్న విశిష్టమైన సేవలు ఎంతో అభినందనీయమని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సందర్భంగా డైరెక్టర్ పా బలరాంని శనివారం వారి చాంబర్లో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ కలిసి గజమాల, రాజతలపాగా, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబం నుండి అంకితభావం కృషి దీక్ష దక్షతలతో కష్టపడి చదివి ఐఆర్ఎస్‌గా ఉన్నత స్థానాన్ని అధిరోహించి ఈ రోజున సిరుల తల్లి సింగరేణి సంస్థకి డైరెక్టర్ పాగా విశిష్టమైన సేవలు అందిస్తూ బలరాం అటు మేనేజ్మెంట్, ఇటు అధికారులు, కార్మికుల మన్ననలు పొందుతూ పేదవారి బడుగు బలహీన వర్గాల వారి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా కార్మికుల సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తూ పర్యావరణ ప్రేమికుడిగా సింగరేణి యావత్ సంస్థలో కోటి మొక్కలు పైగా నాటించి తాను సైతం నాటి ఎంతో కీర్తి ప్రతిష్టలు పొందినాడని తెలిపారు. కోవిడ్ ఉపద్రవంలో కొన్ని కోట్ల రూపాయలతో ఆక్సిజన్ ప్లాంట్స్‌ను సింగరేణికి తెప్పించి పేద కార్మికులకు రోగులకు ఎంతో ఉపయోగపడ్డాడని, కార్మికుల సమస్యల తక్షణ పరిష్కారానికి గ్రీవెన్స్ డే లాంటివి నిర్వహించి కార్మికుల విజ్ఞప్తులు స్వీకరించి వాటి పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్నారు సింగరేణి కార్మికులు ఇంకా ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తూ సింగరేణి లాంటి అతి పెద్ద సంస్థలో డైరెక్టర్ ఫైనాన్స్‌గా విధులు నిర్వహిస్తూనే డైరెక్టర్ పిపిగా, డైరెక్టర్ పాగా అత్యంత సమర్ధవంతంగా అదనపు బాధ్యతలు అన్ని నిర్వహిస్తూ వినూత్నమైన ఆలోచనలతో ముందుకు తీసుకెళ్తూ భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం అనునిత్యం కృషి చేస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్న మన యంగ్ అండ్ డైనమిక్ ఆఫీసర్ బలరాం ఇంకా ఎంతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆచార్య డాక్టర్ మద్దెల అభినందించారు.

సన్మాన గ్రహీత బలరాం స్పందిస్తూ.. సింగరేణి సంస్థ అభివృద్ధికి కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మిక సంక్షేమానికి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి అనునిత్యం కృషి చేస్తానని, నిరంతరం సామాజిక సేవలో మమేకమై ఉండే బహుముఖ ప్రజ్ఞాశాలి, అన్ని రంగాలలో ధీశాలి అయిన ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆధ్వర్యంలో ఈ సత్కారం అభినందన జరగడం అదృష్టంగా భావిస్తున్నానని అభివర్ణించారు.

ఈ అభినందన కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ పా ఎన్ బలరాం, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్‌లతోపాటు ప్రముఖ అంబేద్కర్ వాది, రిటైర్డ్ సింగరేణి జిఎం అందెల ఆనందరావు, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచలో కాంగ్రెస్ సంబురాలు

**శామ్, మే13(కెరటం ప్రతినిధి)**



కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలుపుతూ స్థానిక పాల్వంచ పట్టణంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ నాయకత్వంలో విజయోత్సవ సంబరాలు జరిగాయి. స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన సమావేశమైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎడవల్లి కేక్ కటింగ్ కార్యక్ర మం చేశారు. అనంతరం ర్యాలీగా మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏడవల కృష్ణ మాట్లా డుతూ మతతత్వ పార్టీకి నూకలు చెల్లాయని అన్నారు. కర్ణాటకలో వచ్చిన ఫలితాలు రాబోవు తెలంగాణ ఎన్నికలలో పునరావృతం అవుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, ఐఎన్టీయూసీ నాయకులు ఎస్సే జలీల్ ఖాన్, మండల నాయకులు కొండ వెంకన్న, ఓబీసీ నాయకులు కట్ట సోమయ్య, పాల్వంచ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు గద్దల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, చావా వీరయ్య చౌదరి, భూక్యా శీను, భూక్య రాముడు నాయక్, వానపాకుల రాంబా బు, సూర్యకిరణ్, ఇస్లావత్ అనిల్ కుమార్, లోగాని మురళి పాల్గొన్నారు.



# కర్ణాటకలో కాంగ్రెస్ హవా

- బిజెపి పాలనలో ప్రజలు విసిగిపోయారు
- తెలంగాణలో కూడా కర్ణాటక ఫలితాలే రిపీట్ అవుతాయి
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు





**శామ్, మే13(కెరటం ప్రతినిధి)**

కర్ణాటకలో కాంగ్రెస్ హవా ఏకపక్షంగా సాగిందని, బిజెపి పాలనలో ప్రజలు విసిగిపోయారని, ప్రజలకు సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని కర్ణాటక ఓటర్లు విశ్వసించారని, తెలంగాణలో కూడా కర్ణాటక ఫలితాలే రిపీట్ అవుతాయని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తిలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయము ముందు కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ అద్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో బాణసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్త పరిచారు. అనంతరం అందరూ కూడా స్వీట్స్ తీనిపించుకున్నరు.ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ బిజెపి కాలం చెల్లిందని, బిజెపి ప్రభుత్వం వల్ల ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ఎంత అవినీతి పాలనతో నరకయాతన అనుభవించారని, ప్రజలు విసుగు చెందారని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయని ఎదురు చూసి ఓటుతో తగ్గ గుణపాఠం చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీతో సామాన్య బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రజలు ఆలోచించారన్నారు. ఇక పతనం మొదలైందని, బిజెపికి మరో ఆరు నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో అధికారంలోకి వస్తుందన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ముప్పై శాతం అవినీతి పాలన నడుస్తుందని, ఎందులో కూడా కమిషన్, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కొన్ని వేల కోట్ల రూపాయలు దడుకున్నారని, దళితులకు దళిత బందు అని వాటిల్లో కూడా మూడు లక్షల రూపాయలు కమిషన్ వసూలు చేస్తూ సామాన్య ప్రజలను అనేక ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. కర్ణాటక మాదిరి తెలంగాణ రాష్ట్రంలో బి.అర్.యస్ పార్టీకి ప్రజలు మంచి గుణపాఠం చెప్పుటకు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని, కే.సి.అర్ నిరంకుశ పాలనకు చరమగీతం పడుటకు కొన్ని రోజుల్లో ఉందని, కాంగ్రెస్ పార్టీ అంటే శక్తి, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని, మోదీకి ఇక పతనం మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్ష్మిదేవిపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, ఐఎన్‌టియూసీ నాయకులు ఆల్బర్ట్, కాంగ్రెస్ నాయకులు సుబ్బా రెడ్డి, సారంగా ఫణి, కలిపాక సత్యనారాయణ, నాగేశ్వరావు, మైనార్టీ మహిళ అధ్యక్షురాలు జరీనా, యూత్ నాయకులు శనగ లక్ష్మణ్, జక్కుల శ్రీనివాస్, వసంత్, గడ్డిగుట్ట నరేష్, బట్టు గణేష్, పెద్దమల్లు నాగేశ్వరావు, మైనార్టీ నాయకులు పకృద్దిన్, ఫైజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.